06ATP27_06ATP27.qxd 06-08-2024 PM 10:16 Page 1



## వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మహిళా సంఘాలు ఆర్‌పి రిసోర్స్ పర్సన్స్



వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళ సంఘం రిసోర్స్‌పర్సన్ సభ్యురాలు ఫిర్యాదు చేసిన దృశ్యం

మడకశిర టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామిపై సంఘం మహిళ రిసోర్స్ పర్సన్ సభ్యురాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం సాయంత్రం గత ప్రభుత్వ హయాంలో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి నగర పంచాయితీ పరిధిలోని మహిళా సంఘాలలో పని చేస్తున్నటువంటి (ఆర్‌పి) రిసోర్స్ పర్సన్స్ దగ్గరి నుంచి, పదవి కొనసాగాలంటే ప్రతి ఒక్కరు లక్ష రూపాయలు ఒక్కో ఆర్‌పి దగ్గరి నుంచి ఇవ్వాల్సిందే అంటూ ఒత్తిడి చేసినట్లు మహిళా సంఘాల ఆర్పీలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మా వద్ద నుంచి 7,90,000 లక్షల రూపాయలను నగదు రూపంలో వసూళ్లు చేసుకున్నారు. వెంటనే వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి నుంచి పూర్తి నగదును తిరిగి ఇప్పించాలంటూ సంఘాల రీసెర్చ్ పర్సన్‌లో సంఘం సభ్యురాళ్లతో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్ ఆశ్రయించారు. తమ గోడును వెళ్లగక్కామన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ సుందరంకు రిసోర్స్ పర్సన్ సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై కంప్లైంట్లు అందజేశారు.

## ఉపాధిహామీ పనులపై అధికారులతో జడ్పిటీసి సమీక్ష

అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త



సమీక్ష నిర్వహిస్తున్న జడ్పిటిసి ఉమేష్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి ఉమేష్ ఉపాధి హామీ పథకం ఏపిఓ శివన్న ఉద్యోగులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకంలో ప్రస్తుతం మినీ గోకులాల షెడ్లు మంజూరు అయినట్లు శివన్న జడ్పిటిసి ఎస్ఈకి తెలిపారు. రెండు పశువుల మినీ గోకుళం యూనిట్ విలువ 1.15 లక్షలు అందులో ఉపాధిహామీ పథకం నిధులు 1,03,500 రైతు వాటా 11,500, నాలుగు పశువుల మినీ గోకుళం యూనిట్ విలువ 1.85లక్షలు, ఇందులో ఉపాధిహామీ నిధులు 1,66,500 రైతు వాటా 18,500, ఆరు పశువుల మినీ గోకుళం యూనిట్ ధర 2030,000, ఉపాధిహామీ నిధులు 2,07000 రైతు వాటా 23వేలు, గొర్రెల మేకల షెడ్డు 20 జీవాల షెడ్డు యూనిట్ విలువ 1.30 లక్షలు, ఉపాధిహామీ నిధులు 91,000, రైతు వాటా 39,000, 50 జీవాల షెడ్ యూనిట్ విలువ 2,30,000 ఉపాధిహామీ నిధులు 1,61,000 రైతు వాటా 69వేలు, కోళ్ల షెడ్డు 100 కోళ్లకుగాను యూనిట్ విలువ 87వేలు, ఉపాధిహామీ నిధులు 60,900 రైతు వాటా 26,100, రెండు వందల కోళ్ల షెడ్డు యూనిట్ విలువ 1,32000, ఉపాధిహామీ నిధులు 92,400, రైతు వాటా 39,600 అవకాశం ఉందని ఏపిఓ జడ్పిటిసికి తెలిపారు. షెడ్లు అవసరం ఉన్న రైతులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్‌కార్డు, జాబ్ కార్డు, స్థలం హక్కు పత్రం, బ్యాంకు పాస్‌బుక్‌తో వెటర్నరీ వారి అనుమతితో ఉపాధిహామీ కార్యాలయానికి రావాలన్నారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు శివన్న, శివప్ప తదితరులు ఉన్నారు.

## చౌక డిపోను ప్రారంభించిన జడ్పిటిసి

అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త



డిపోను ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళిలో నూతనంగా చౌక డిపోను జడ్పిటిసి ఉమేష్, మంగళవారం ప్రారంభించారు. బియ్యంతో పాటు రాగులను ప్రస్తుతానికి అందజేస్తారని, రాబోవు రోజుల్లో మరిన్ని సరుకులను సబ్సిడికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి రాజన్న, గోవిందప్ప, కరియన్న, రంగప్ప, పవన్, బసవరాజు, మంజునాథ్, శశి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

గోరంట్ల, ఆగస్టు 06 ప్రభాతవార్త,




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తల్లిలాలే బిడ్డకు శ్రీరామక్ష అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల మండల పరిధిలోని మలసముద్రం అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం. నేటిఅధునిక ప్రపంచంలో చాలామందికి ఈ విషయాన్ని గ్రహించక తమ బిడ్డలకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పిల్లలకు డబ్బా పాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సంయుక్త, రాజేశ్వరి, టీడీపీ నాయకులు వెంకట శివారెడ్డి, రంగయ్య, సత్యమయ్య, రాము, ఆదినారాయణ, శ్రీనివాసులు గర్భవతులు, బాలింతలు గ్రామ ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలసముద్రలో తల్లిపాల వారోత్సవాలు

గోరంట్ల, ఆగస్టు 06 ప్రభాతవార్త,



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తల్లిపాలలో వ్యాధి నిరోదక శక్తి అధికంగా ఉంటుందని పుట్టిన వెంటనే బిడ్డకు మురుప్రాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు. తల్లిపాల వారోత్సవంలో భాగంగా మంగళవారం పాలసముద్రం అంగన్వాడీ కేంద్రం 1 వద్ద గర్భవతులకు తల్లులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యుఅతిథులుగా ఎంపీపీ ప్రమీళ మర్తి, తెలుగుదేశం నాయకులు రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీసభ్యులు బెల్లాలచెరువు చంద్ర, క్లస్టర్ ఇంచార్జ మనోహర్, మూర్తి, గంగాధర్, ఇర్షాద్ మరియు పాలసముద్రం గ్రామస్థులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రిప్పు, స్ప్రింక్లర్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 05 ప్రభాతవార్త

రైతులకు 2024-25వ ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం బిందు అలాగే తుంపెర సేద్యానికి (డ్రిప్, స్ప్రింక్లర్స్ ఇరిగేషన్) అత్యధిక టార్గెట్స్ ఇవ్వడం జరిగిందని ఎంఐఏఓ రవిశేఖర్ ఓ ప్రకటనలు తెలిపారు. ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన, అందిస్తుందని త్వరగా కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మ ఒడలంలో ఉన్న రైతు సోదరులందరూ బోర్లు బావులు కలిగి, నీటి వసతి ఉన్న ప్రతి ఒక్క రైతు దరఖాస్తు చేసుకోవానలి ఎంఐఏఓ రవిశేఖర్ తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ కావలసిన వారు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఇందుకుగాను ఎఫ్ఎంబి స్కెచ్, చెక్కుబంది సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, బొర్వెల్ కరెంటు బిల్లు డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుని రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశ్శారు. ఇతర వివరాలకు 7995010085కు సంప్రదించాలన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం.. సిడిపిఓ

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

తల్లిపాలు బిడ్డకు అన్ని టీకాలకన్నా శ్రేయస్కరమని చెన్నేకొత్తపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం ఐసిడిఎస్, సిడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.. తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమని తల్లిపాలు బిడ్డకు బాగా ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తల్లులకు వివరించారు. ప్రస్తుతం ఆ సాంప్రదాయానికి విరుద్దంగా కొందరు తల్లులు పిల్లలకు తల్లిపాలు పట్టకుండా పోత పాలు పట్టడం జరుగుతోంది. దీంతో పిల్లల్లో పౌష్టికత ఎదుగుదల లోపిస్తోందని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి అయిదు నెలలు పిల్లలకు పుష్టిగా పాలు ఇవ్వాలని అప్పుడే పిల్లలు బాగా ఆరోగ్యంగా ఎదగగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## నెరమెట్లలో వ్యక్తి ఆత్మహత్యా యత్నం

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన హనుమంతు

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి మంగళవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో పడివున్న అతన్ని కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఉరవకొండ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాగా ఆత్మహత్యా యత్నానికిగల కారణాలు తెలియరాకపోగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ఓడీఎఫ్ సర్వేను తనిఖీ చేసిన ఈఓఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శి

-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఓడీఎఫ్ సర్వేను తనిఖీ చేస్తున్న ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

పట్టణంలో జరుగుతున్న ఓడీఎఫ్ సర్వేను మంగళవారం ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తనిఖీ చేశారు. పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో సర్వే సిబ్బందితోపాటు ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. బహిరంగ మల విసర్జన కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా సర్వే సిబ్బందిను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పాటలు, మాటలు ఎందరినో ఉత్తేజితులను చేశాయి

-భౌతికంగా లేకపోయినా ఆయన పోరాటం చిరస్మరణీయం

-ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి సభలో వక్తలు

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శివన్న

ప్రజా గాయకుడు, విప్లవ కవి గద్దర్ భౌతికంగా మనకు దూరమైనా ఆయన పాడిన పాటలు, ఆయన కలం నుంచి జాలువారిన మాటలు ఎందరినో ఉత్తేజితం చేస్తునే ఉంటాయని వక్తలు అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ ఆవరణంలో గద్దర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శివన్న, చాబాల సర్పంచ్ యం.జగదీష్, మోపిడి మాజీ సర్పంచ్ గోవిందు, ప్రజా సంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు, మీనుగ గోపాల్, రామాంజినేయులు, ఎల్లన్న, ఈశ్వరయ్య, ప్రభాకర్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొని మాట్లాడుతూ తూప్రాన్‌లో 1949లో జన్మించిన విఠల్‌రావు అలియాస్ గద్దర్ తన తుదిశ్వాస విడిచేవరకు అణగారిన వర్గాలు, తాడిత, పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడారన్నారు. గద్దర్ ఓ యుద్ధగీతమని కత్తుల వంతెన మీద కవాతు చేసిన ఆయన పీడిత వర్గాల గొంతుకగా నిలిచారన్నారు. పాటనే అస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారన్నారు. గద్దర్ అసమానతల సమాజంలో పాలకులు, భూస్వాముల అణచివేత, దోపిడీను ధిక్కరించారని కొనియాడారు. వర్ధంతి కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గద్దర్ రచించి పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఐఎస్ఓ గుర్తింపు కోసం సిద్ధమవుతున్న ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం

-సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు చేసిన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండల తహశీల్దార్ కార్యాలయం

ప్రతిష్టాత్మక ఐ.ఎస్.ఓ 9001:2015 సర్టిఫికేట్‌ను పొందేందుకు ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం సిద్ధమౌతోంది. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఐ.ఎస్.ఓ గుర్తింపునకు మండల తహశీల్దార్ కార్యాలయంను జిల్లా అధికారులు ఎంపికచేసి ఐ.ఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా ముస్తాబు చేయడానికి శరవేగంగా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే మంగళవారం కార్యాలయంలో సిబ్బందితో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ప్రత్యేక సమావేశం నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. ఏ ప్రభుత్వ కార్యాలయమైనా ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందాలంటే 39 రకాల ప్రమాణాలు అవసరంకాగా ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో అదనంగా మరో మూడు కలిపి 42 ప్రమాణాలు ఉండేలా చూస్తున్నారు. ప్రమాణాల్లో సమావేశ మందిరాలవద్ద కోటేషన్లు/పోస్టర్లు, గదులు/ఛాంబర్లు/క్యాబిన్ల కోసం గుర్తింపు బోర్డులు, హోదా బోర్డులు, ఆర్‌టీఐ ప్రదర్శన చార్ట్, రికార్డు రూమ్ నిర్వహణ, ఫైల్ డిస్పోజల్ డాక్యుమెంటేషన్, కంప్యూటర్స్ నంబరింగ్/సర్వీసు రిపోర్టు, నెట్‌వర్క్ రేఖా చిత్రం, ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్, ఫర్నిచర్/అల్మారాలు/ఫ్యాన్ల నంబరింగ్, ఐడీ కార్డులు, వ్యవస్థ పట్టిక, ఆఫీస్ ప్రొసీజర్ ఫ్లో, కొనగోలు రిజిస్టర్/రికార్డులు, విక్రేతల జాబితా, స్టాక్ రిజిస్టర్, తపాల్ రిజిస్టర్, మినిట్స్ రిజిస్టర్, సందర్శకుల నమోదు రిజిస్టర్, పిర్యాదుల రిజిస్టర్, రిసెప్షన్ టేబుల్, వర్క్ టైమింగ్ బోర్డు, లంచ్ టైమింగ్స్, ఫైర్ ఎన్ఓసీ, బిల్డింగ్ ఫిట్నెస్, లేఅవుట్, బిల్డింగ్ రిపేర్ల కోసం ప్రొక్యూర్‌మెంట్/కొనగోలు విధానం, నాణ్యత ప్రమాణాలు, గోల్స్/ఆబ్జెక్టివ్స్ (లక్ష్యాలు), కమిటీల ఏర్పాటు, పిర్యాదుల కమిటీ, పిర్యాదులు, ఫీడ్ బ్యాక్ బాక్సులు, నోటీసు బోర్డులు, సురక్షిత నిష్క్రమణ పాయింట్లు, ప్రథమ చికిత్స పెట్టె, సైన్ బోర్డులు, ఫోర్ ఐడెంటిఫికేషన్ బోర్డులు, అత్యవసర సంప్రదింపు నంబర్ల జాబితా, శిక్షణల రిజిస్టర్, సిటిజన్ చార్ట్, మంచినీటి సౌకర్యం, సందర్శకులు వేచివుండే గది, దిన, వారపత్రికలు లాంటి అన్ని రకాల ప్రమాణాలను కల్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవలే గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం ప్రతిష్టాత్మక ఐ.ఎస్.ఓ సర్టిఫికేట్ పొందిన విషయం తెలిసిందే. ఇప్పుడు గుంతకల్లు డివిజన్ పరిధిలోని ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ఐ.ఎస్.ఓ గుర్తింపు సర్టిఫికేట్ పొందేందుకు రూపుదిద్దుకొంటుండటం శుభపరిణామమని చెప్పాలి.

## శాస్త్రీయ విద్యా విధానంతోనే దేశ పురోగాభివృద్ధి

-బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

-ఉరవకొండలో ఎస్ఎఫ్ఐ 32వ జిల్లా ప్లీనరీ, బహిరంగ సభ, ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

శాస్త్రీయ విద్యా విధానంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జీవితాలకు ఏది అవసరమో ఆ విద్యనే నేర్చుకోవడం అవసరమని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) 32వ జిల్లా ప్లీనరీ సమావేశం సందర్భంగా మంగళవారం పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలో జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ దేశంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లే విద్యా విధానం అమలు కావడంలేదని వాపోయారు. మధ్యాన్నం భోజనం పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పునరుద్ధరించాలని దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ప్రత్యేక గది అవసరమని, ప్రభుత్వ విద్యతోపాటు ప్రైవేటు విద్య కూడా బలపర్చాలన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుతోనే దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తోందని అయితే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని వాపోయారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని యత్నిస్తున్నాయన్నారు. రాజ్యాంగం కోటాదీశ్వరులు, నిరుపేద అందరూ సమానమని చెబుతోందని అయితే దేశంలో కోటాదీశ్వరులు, నిరుపేదలు వేరువేరుగా ఉంటున్నారన్నారు. దేశంలో చదువుకొంటున్న వారందరికీ ఉద్యోగాలు అవసరం అన్నారు. జిల్లాలో 19 నుంచి 20 సంవత్సరాల మధ్య వయసుగల వారు 3 లక్షల మంది ఉన్నారని, 21 నుంచి 39 మధ్య వయసుగల వారు 5 లక్షల మంది ఉన్నారని వారందరికీ ఉద్యోగాలు కావాలని, వారికి ఉద్యోగాలు కావాలంటే పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్లు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, వ్యాపార రంగాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టాలన్నారు. బహిరంగ సభకు ముందు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పట్టణ ప్రధాన వీధుల్లో విద్యార్థినీ విద్యార్థులతో భారీ ప్రదర్శన జరుగగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్, జిల్లా అధ్యక్షుడు శివ, కార్యదర్శి పరమేష్, ఉపాధ్యక్షులు సిద్దార్థ్, వంశీ, తరిమెల గిరి, సహాయ కార్యదర్శులు సూర్య, వెంకీ, భీమ, శివ, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొన్న లారీ

- నలుగురికి గాయాలు

గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త

63వ జాతీయ రహదారిపై తొండపాడు గ్రామ శివారులో ఆటోను లారీ ఢీ కొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. రోడ్డు పక్కన ఆగివున్న ఆటోను లారీ వేగంగా ఢీ కొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఆటోలో వున్న లక్ష్మీదేవి, రామాంజినేయులు, శ్రీనివాసులు, పీరాలు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త :



మహిళా కమీషన్ రాష్ట్ర సభ్యురాలు మాట్లాడుతున్న దృశ్యం

నవజాత శిశువులకు పోషక పదార్థాలు అందించే తల్లిపాలు శ్రేయస్కరమని ఏపి రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ రుకియాబేగం పేర్కొన్నారు. మంగళవారం చాకలివీధిలోని అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు సంపూర్ణ పోషణతో పాటు తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా వుంటాయన్నారు. అనంతరం 5మందిగర్భవతులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఢిల్లీశ్వరి, సూపర్‌వైజర్ నాగేశ్వరి, భారతి, భార్గవి, నాగరత్న, చారుశీల, తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ ఫీజు వసూళ్లలో అక్రమాలపై డీఎల్‌పీఓ విచారణ

-నివేదికను డీపీఓకు సమర్పిస్తానన్న డీఎల్‌పీఓ బి.సుమన జయంతి

ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న అనంతపురం డీఎల్‌పీఓ బి.సుమన జయంతి

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 2020-21 మధ్య కాలంలో బిల్డింగ్ ఫీజుల వసూళ్లలో జరిగిన అక్రమాలపై మంగళవారం అనంతపురం డీఎల్‌పీఓ బి.సుమన జయంతి విచారణ జరిపారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీకు చేరుకున్న డీఎల్‌పీఓ బిల్డింగ్ ఫీజుల వసూళ్లకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ బి.సుమన జయంతి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ 2020-21 మధ్య పంచాయతీ ద్వారా జరిగిన బిల్డింగ్ ఫీజుల వసూళ్ల వివరాలను కోరుతూ సామాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తుపై ఈఓఆర్‌డీ ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగరాజుపై వచ్చిన పిర్యాదు మేరకు విచారణ కొనసాగుతోందన్నారు. 2020-21 మధ్య కాలంలో 168 బిల్డింగుల నుండి ఫీజులు వసూళు జరుగగా 7 బిల్డింగ్ ఫీజుల వసూళ్లపై అభియోగాలు వచ్చాయన్నారు. కట్టించుకోవాల్సిన ఫీజుల కంటే తక్కువ కట్టించుకొని పంచాయతీ ఆదాయానికి గండి కొట్టడం జరిగిందన్న పిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరిపి నివేదికను డీపీఓకు అందజేయడం జరుగుతుందని డీఎల్‌పీఓ వివరించారు. ఈ క్రమంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జూనియర్ అసిస్టెంట్ నాగరాజుతో రాతమూలకంగా సంజాయిషీను తీసుకుంటామన్నారు. ఈ విచారణలో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పాల్గొన్నారు.

## వ్యవసాయరంగాన్ని ఆదుకోవాలి

-బిజెపి కిసాన్‌మోర్చా

గుత్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త



విఆర్‌ఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

వర్షాభావ పరిస్థితుల వల్ల ఉమ్మడి జిల్లాలోని 40 మండలాల్లో రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు తిమ్మారెడ్డి డిమాండ్ చేశారు. భూగర్భజలాలు అడుగంటిన నేపథ్యంలో హంద్రీనీవా, జిబిటి కాలువల ద్వారా సాగునీరు అందించాలని కోరారు. రాయితీతో విత్తనాలు ఇవ్వాలని, కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలన్నారు. అనంతరం విఆర్ఓ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరేష్‌చౌదరి, కంబగిరి, వేణుగోపాల్‌రాయ్, సుబ్బిరెడ్డి, ఆంజనేయులు, రమేష్‌రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయానికి చిత్రపటాలు అందచేసిన టిడిపి నాయకులు

అమరాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త



సచివాలయానికి ఫోటోలు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని మద్దనకుంట గ్రామ సచివాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను తెలుగుదేశం పార్టీ నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, టిడిపి పంచాయతీ కన్వీనర్ యంజారప్ప, మాజీ సర్పంచు శకునప్ప, టిడిపి సీనియర్ నాయకుడు రవిప్రకాష్, వీరలింగప్ప, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

అమరాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

మండల కేంద్రమైన అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఎంపిడిఓ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వంలో ప్రకటించిన మెనూ బోర్డు వుండడంతో తక్షణం దాన్ని తొలగించాలని ప్రధానోపాధ్యాయునికి ఎంపిడిఓ సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరును పరిశీలించారు.

## కరువు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

- జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి

అమరాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

కరువుకు నిలయంగా మారిన సత్యసాయి జిల్లాలోని రైతులను, మహిళా సంఘాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు బిజెపి నాయకులు వినతిపత్రం అందచేశారు. బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సామల కేశవరెడ్డి, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు ఆయన కార్యాలయలంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్షమీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డే రంగేగౌడ, సడ్లపల్లి కృష్ణప్ప, అసెంబ్లీ ఇన్‌చార్జ్ డాక్టర్ కెఆర్‌వి గుప్తా, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ కాసెట్టి రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు హరిప్రసాద్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ దస్తగిరిబాష, పట్టపర్తి పట్టణ అధ్యక్షులు సాకే రామాంజినేయులు, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రమణప్ప, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్‌వైట్ల, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ, ఎస్‌సి మోర్చా రవి, పుట్టపర్తి రూరల్ భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నారాయణప్ప, జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్టప్ప, కార్మిక సెల్ కన్వీనర్ బాల, తదితరులు పాల్గొన్నారు.

05ATP06_05ATP06.qxd 06-08-2024 PM 10:18 Page 1



# ఘనంగా రిటైర్డ్ ఐఏఎస్ కుమారుని వివాహ వేడుకలు





రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎంఎల్ఏ సిద్ధారెడ్డి

**కదిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

రిటైర్డ్ ఐఏఎస్ వెంకటరమణారెడ్డి కుమారుడు డా.యోగేశ్వర్‌రెడ్డి-డా.మైత్రి వివాహ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పి రత్నతోపాటు పలు జిల్లాలకు చెందిన ఐఎఎస్, ఐపిఎస్‌లు పాల్గొన్నారు. పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో వధువరులు యోగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మైత్రి వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్లు ఎమ్మెల్యేలు, ఎంపిలు, సబ్ కలెక్టర్లు, ఆర్డిఓలతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులను పరిశీలించిన ఇన్‌చార్జ్ తహశీల్దార్




పెట్రోల్ బంకును పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ తహశీల్దార్

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామం, గుత్తి - తాడిపత్రి జాతీయ రహదారి సుంకులమ్మ ఆలయం సమీపంలోని పెట్రోల్, డీజిల్ బంకును మంగళవారం ఇన్‌చార్జ్ తహశీల్దార్ బాలమ్మ తనిఖీ చేశారు. పెట్రోల్ బంకులోని పెట్రోల్, డీజిల్ నాణ్యతను, వినియోగదారులకు నిబంధనల మేరకు అనుసరిస్తున్నారా లేదా అని పలువురితో విచారించారు. ఒక లీటర్ పరిమాణంలోని పెట్రోల్‌ను బయటకి తీసి కొలతలు సరిచూశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి సూర్యనారాయణ, ఆర్ఐ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

# పండ్లతోటలను పరిశీలించిన ఏపిడి



రికార్డులను పరిశీలిస్తున్న ఏపిడి

**యల్లనూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని మేడికుర్తి గ్రామంలో మంగళవారం ఏపిడి వెంకటరత్నం పండ్లతోటలను, రోడ్డుకు ఇరువైపులా వున్న చెట్లను పరిశీలించారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి పనులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపిడి మాట్లాడుతూ పనులకు సంబంధించి పని ప్రదేశాల్లో నేమ్‌బోర్డులను ఏర్పాటు చేయాలని, రిజిస్టర్లను మెయింటెన్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ షబ్బీర్‌బాష, ఏపిడి అసిస్టెంట్స్ నరేంద్ర, టిఎలు శీన, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**అనంతపురం రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు గ్రామం నందు తల్లిపాల వారోత్స వాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వచ్చే తల్లులకు మరియు గ్రామంలోని ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే గోడపత్రికలను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అవార్డు గ్రహీత నందిత, రైబర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మచ్చ కిరణ్‌సాయి, ధోని సాకేరాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొన్న మినీవ్యాన్

## - పలువురికి గాయాలు

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.కొండాపురం వద్ద ప్రయాణీకులతో వెళుతున్న ఆటోను మినీవ్యాన్ ఢీ కొన్న సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. నార్పల నుండి తాడిపత్రికి బేల్దారి పనికి వెళుతున్న ప్రయాణీకుల ఆటోను ఏ.కొండాపురం గ్రామం స్పీడ్ బ్రేకర్ వద్ద మినీ వ్యాన్ వేగంగా వచ్చి ఢీ కొంది, ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న మీసాల కళ్యాణ్‌కు రక్తగాయాలు కాగా సాయికుమార్, రవితేజ, మీసాల నాగార్జునకు స్వల్పగాయాలయ్యాయి. మీసాల నాగార్జున ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# రూ.|| లక్షలు చోరీ



దుండగులు చోరీ చేసిన నివాసం

**కదిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

పట్టణంలోని బైపాస్‌రోడ్డులో నివాసం ఉంటున్న యామిని మెడికల్స్ నిర్వాహకుల నివాసంలో పట్ట పగలే రూ.11 లక్షలు చోరీ జరిగింది. పట్టణ సిఐ పుల్లయ్య తెలిపిన వివరా లమేరకు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చోరీ జరిగినట్లు సిసి పుటేజీల ద్వారా తెలిసిందన్నారు. ఈ యామిని మెడికల్స్ నిర్వాహకులు పెళ్లికి పోవడంతో అతని సతీమణి మెడికల్ షాపులో వ్యాపారం చేసుకుంటోందన్నారు. ఇది గమనించిన దుండగులు మెడికల్ షాపు పైన నివాసం ఉన్న ఇంట్లో చొరబడి రూ.11 లక్షలు చోరీ చేశారు. చోరీ జరిగిన విషయాన్ని మధుసూధన్ లిఖిత పూర్వ కంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు సిసి పుటేజీతో విచారణ నిర్వహించి దుండగులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ తెలిపారు.

# ఆర్‌డిటి ఆధ్వర్యంలో అథ్లెటిక్ క్రీడల పోటీలు



పరుగుపందెలో పాల్గొంటున్న విద్యార్థినీలు




విజేతలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ

**నల్లచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక జెడ్‌పిహెచ్ స్కూల్ నందు మంగళవారం ఆర్‌డిటి ఆధ్వర్యంలో అథ్లెటిక్ క్రీడల పోటీలు నిర్వహించడం జరిగింది. అథ్లెటిక్ క్రీడల పోటీలలో గెలుపొందిన బాలికలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ తెలిపారు. క్రీడా పోటీలలో నల్లచెరువు, నల్లచెరువు కెజిబివి పాఠశాల బాలికలు, అలాగే నల్లగుంట్లపల్లి జెడ్‌పిహెచ్ స్కూల్, సిజి ప్రాజెక్ట్ గురుకుల పాఠశాల, తనకల్లు కెజిబివి పాఠశాల బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ మాట్లాడుతూ క్రీడా పోటీలు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అతి ముఖ్యమైనవనీ, ఆటలు ఆడేటప్పుడు సరైన వ్యాయామాలు చేస్తే శరీరం సహకరిస్తుందని, మనిషి యొక్క అవయవాలు బాగా పనిచేస్తాయని, విద్యతో పాటు క్రీడా పోటీలు కూడా విద్యార్థులకు అవసరమని, రాబోయే కాలానికి క్రీడల్లో పోటీ చేసేందుకు అవకాశం దక్కుతుందని విద్యార్థినీలకు తెలియజేశారు. అథ్లెటిక్స్ క్రీడాపోటీలలో 100 మీటర్ల పరుగుపందెంలో నల్లచెరువు జెడ్పి హైస్కూల్ విద్యార్థిని ఎస్.సుజైన్, ఎస్.షాపియా, 60 మీటర్ల పరుగుపందెంలో తనకల్లు కెజిబివి పాఠశాల విద్యార్థినీలు గోపిక అరుంధతిలు విజేతలుగా నిలిచారు. షాట్‌పుట్ విభాగంలో మహేశ్వరి, లిలారెడ్డి, తనకల్లు మోడల్ స్కూల్ విద్యార్థిని శైలజలు విజేతలుగా నిలిచారు. 200 మీటర్లలో మహేశ్వరి, సిజి ప్రాజెక్ట్ వేదవతి, కెజిబివి తనకల్లు విద్యార్థినీ గోపిక, నల్లచెరువు జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థిని వెన్నెల, షాట్‌పుట్‌లో నల్లచెరువు పాఠశాలకు చెందిన మధు, ఏపి మోడల్ స్కూల్ విజయలక్ష్మీ వీరందరూ క్రీడా పోటీలలో విజేతలుగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్‌రెడ్డి, పిడి.చిన్నరెడ్డెప్ప, షఫీ, హరినాథ్‌రెడ్డి, సంధ్యారాణి, రాధా, సుజాత, దర్బార్‌బీ, ఇన్‌చార్జ్ ఏటిఎల్ భాషా, ఎస్‌టిఎల్, ఎంఎన్‌డి రామప్రతాప్‌రెడ్డి, తిప్పమయ్యఆ, సిఓ రామానుజులు, పుష ్పలత, ఆర్‌డిటి సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాల అందజేత

**నల్లచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



గ్రామ సచివాలయానికి చిత్రపటాలను అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మండల పరిధిలోని కదిరి పూలకుంట గ్రామ సచివాలయానికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు భరత్ కుమార్, శ్రీనివాసులు, వేమనారాయణలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్‌కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిత్రపటాలను గ్రామ సచివాలయ పంఛాయతీ సెక్రటరీ రమణప్పనాయుడుకి, సిబ్బందికి అందజేయడం జరిగింది. ఇందుకు ఎంఆర్‌పిఎస్ నాయకులకు గ్రామ సచివాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని వైద్యశాలలో మంగళవారం తాడిపత్రి సబ్ యూనిట్ అధికారి, రాయలచెరువు వైద్యశాలలో వైద్యులు అప్పయ్య ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, సిబ్బందికి యాంటీ లార్వా పద్దతుల గురించి సెక్టార్ కంట్రోల్ హైజింగ్‌పై అవగాహన కల్పించారు. కుటుంబ సంక్షేమ శాఖ అధికారి ఆదేశానుసారం ప్రతిరోజు ఫీవర్‌సర్వే సక్రమంగా నిర్వహించాలని తెలిపారు, పిహెచ్‌సిలో వున్నటువంటి ల్యాబ్‌లో వున్న రికార్డులను పరిశీలించి వారు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీరామ్‌కుమార్, వైద్యులు అప్పయ్య, సిహెచ్‌ఓ జుబేదా, సిహెచ్‌ఎన్ వెంకటలక్ష్మి, సబ్‌మీట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎల్‌డి కంప్యూటర్ సరితాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయసహాయ కార్యక్రమం

## - న్యాయ సలహాల గురించి వివరించిన జడ్జి శివప్రసాద్‌యాదవ్



న్యాయ సలహాల గురించి వివరిస్తున్న జడ్జి శివప్రసాద్‌యాదవ్

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని పుప్పాలతాండ గ్రామంలో మంగళవారం జడ్జి శివప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయము గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయము షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు, మతిస్థిమితం లేనివారు, స్త్రీలు, పిల్లలు, పారిశ్రామిక కార్మికులు, బాలనేరస్తులు, సంవత్స రాదాయం మూడు లక్షలకు మించని ఒసి, బిసిలు అర్హులని పేర్కొన్నారు. లోక్‌అదాలత్‌లో కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అన్ని రకాల సివిల్ కేసులు, రాజీపడదగిన కేసులు, కుటుంబ తగాదా కేసులు, లేబర్‌కోర్టు కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, టెలిఫోన్, మున్సిపాలిటీ, ఇన్సూరెన్స్, రెవెన్యూ సమస్యలను లోక్‌అదాలత్‌తో పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. అనంతరం వైద్యధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలమ్మ, వైద్యాధికారి దీవరాజన్, సిఐ నాగార్జునరెడ్డి, ఇఓఆర్‌డి వెంకటేష్, సర్పంచు దేవేంద్ర, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలను పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో ఎండుతున్న పంటలను మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ, రైతు సంఘం బృందం పరిశీలించింది. ఇందులో భాగంగా వేములపాడు వద్ద సాగులో వున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతులు సాగుచేసిన వేరుశనగ, పత్తి, కొర్ర, కంది పంటలు వర్షాలు లేక ఎండిపోతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సాయం 20 రూపాయలను అందించాలన్నారు. యాడికి కాలువకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు నిరంతరం పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదరివర్గసభ్యులు రాజారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, ఏపి కౌలు రైతు జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దె రాముడు సిపిఐ, రైతు సంఘం నాయకులు సూర్యనారాయణ, సంజీవరెడ్డి, గరిడి శివన్న, యువ నాయకులు జూటూరు మహబూబ్‌రబ్బాని, జూటూరు సర్దార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

యల్లనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు తాడిపత్రి ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్‌రెడ్డి మంగళవారం నగదు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన అప్సానా 462/600 అనే విద్యార్థికి 5 వేల రూపాయలు, ఖాజా 423/600కు 3 వేలు, మహేష్ 401/600 అనే విద్యార్థికి 2 వేల రూపాయల చొప్పున ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం అభ్యసించి ప్రస్తుతం విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థుల తండ్రి, తాడిపత్రి ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్‌రెడ్డి నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమ్మ, పలువురు సంఘం పెన్షనర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక డాక్టర్, పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారు పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటారు.

# రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా శింగనమల నియోజకవర్గంలో కొంత మంది రైతులు పంటలు సాగుచేశారని, మరికొందరు రైతులు పంటలను సాగుచేయలేదన్నారు. పంటలు వేసిన వారికి అధికారులు ఈ క్రాప్ బుకింగ్ సమర్థవంతంగా నిర్వహించి రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ వర్తించేలా చూడాలన్నారు. పంటలు వేయని రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి సహాయం అందించాలన్నారు. హెచ్ఎల్‌సి కాలువల ద్వారా రైతులకు నీరు అందించడం వల్ల భూగర్భజలాలు పెరిగి కొంతవరకు తాగు, సాగునీటికి ఉపయోగపడుతుందన్నారు. రైతులు అంతర్‌పంటలు వేసుకునేందుకు విత్తనాలను ఉచితంగా అందచేయాలన్నారు. డ్రిప్పులు, వైర్లు, వ్యవసాయ పరికరాలు, పనిముట్లు వంద శాతం సబ్సిడీతో అందించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షుడు కమ్మరి కాశీవిశ్వనాథ్, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు అయ్యప్ప, ఒబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని దైవాలమడుగు, కేశవరాయునిపేట, లక్షుంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించనున్నట్లు తేదేపా మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తేదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

# జ్యువెలర్స్ వ్యాపారిని కర్ణాటక పోలీసులు తీసుకెళ్లడం బాధాకరం..



జువెలర్స్ వ్యాపారిని తీసుకెళ్తున్న కర్ణాటక పోలీసులు

**ధర్మవరం రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

పట్టణంలోని పాజీన్ అనే స్వర్ణకారుల వ్యాపారస్తున్ని చిత్రదుర్గం పోలీసులు తీసుకెళ్లడం బాధాకరమని పట్టణ జ్యువెలర్స్ సంఘం అధ్యక్షులు ఖలీల్‌రెహమాన్, ఉపాధ్యక్షులు కేఎస్ ప్రకాష్, ప్రముఖ వ్యాపార వేత్త రౌవుఫ్ తెలిపారు. ఈ సందర్భంగా చిత్రదుర్గం పోలీసులు పట్టణంలోని షాజిన్ అనే స్వర్ణకారుల వ్యాపారస్తుని అనుకోకుండా వన్‌టౌన్ పోలీసుల ద్వారా తీసుకెళ్లడం పద్దతి కాదని తెలిపారు. గత నెలలోనే అనంతపురం పోలీసులకు ఈ కేసు మీద పూర్తిగా రికవరీ చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరలా అదే కేసు మీద చిత్రదుర్గ పోలీసులు అనంతపురం పోలీసుల సహకారంతో మా వ్యాపారిని తీసుకుపోవడం ఎంత వరకు సమంజసం అని తెలిపారు. పట్టణ పోలీస్ వ్యవస్థా స్వర్ణకారుల వ్యవస్థపై కక్ష సాధింపు చర్యలు కూడా చేస్తోందని, మాకు న్యాయం చేయాలని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కీ.శే.వైఎస్ఆర్‌కి, ప్రస్తుతం మ ఉఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కూడా తెలపడం జరిగిందన్నారు. ఓ చట్టం ద్వారా మాకు రక్షణ భద్రత ఉన్నా కూడా మా వ్యాపారస్తుల్ని తీసుకొని వెళ్లడం ఎంత వరకు సమంజసమని వారు పోలీసులను ప్రశ్నించారు. ఏది ఏమైనా మా వ్యాపారస్తుని విడుదల చేసేంత వరకు పట్టణ జ్యువెలర్స్ సంఘం తరుపున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతపురం ఎస్పీను కలిసి జరిగిన వివరాలను తెలియజేసి మాకు న్యాయం చేసే విధంగా తాము పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది పట్టణ జ్యువెలర్స్ వారు పాల్గొన్నారు.

# ఈ పంట బుక్కింగ్ పై అవగాహన కార్యక్రమం

**గోరంట్ల ఆగస్టు 06 ప్రభాతవార్త,**

మండలంలోని మలసముద్రం పంచాయతీ సచివాలయంలో మంగళవారంసర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అగ్రికల్చర్ ఏఓ మాట్లాడుతూ పంటవేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట బుక్కింగ్ చేసుకోవడం ద్వారా క్రాప్ ఇన్సు రెన్ స్, రుణమాఫీ అన్నదాన సుఖీభవ, పీఎం కిసాన్ బ్యాంకు తదితరివి రావాలంటే ఈ పంట నమోదు అవసరమన్నారు. ఈ కార్య క్రమంలో అగ్రికల్చర్ ఏఓ సర్పంచ్, సువర్ణ అశ్వర్థ రెడ్డి, అగికల్చర్ అసిస్టెంట్ పుష్పావతి, పంచాయతీ సెక్రటరీ సంయుక్త మరియు రైతులు పాల్గొన్నారు.

# బంజారా జాతీయ నేత కేశవనాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

## -ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన బంజారా నాయకులు



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను బంజారా సాంప్రదాయ పద్ధతిలో సన్మానిస్తున్న బంజారా నాయకులు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్‌కు ఎమ్మెలీ స పదవి ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను బంజారా నాయకులు కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని తన ఛాంబర్‌లో మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా నాయకులు ఆయన్ను బంజారా సాంప్రదాయ పద్ధతిలో సన్మానించి బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ 1970 నంచి రాజకీయాల్లో కొనసాగుతూ అంచెలంచెలుగా రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగిన కేశవనాయక్‌కు ఎమ్మెల్సీ లేదా క్యాబినెట్ ర్యాంకు కల్గిన కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బంజారా ఓటు బ్యాంకు చీలకుండా ఉరవకొండ, కళ్యాణదుర్గం, ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాలోని పల్లె పల్లెలో తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేశారన్నారు. సేవాలాల్ జయంతి ఉత్స వాలకు ప్రభుత్వం ద్వారా 50 లక్షల రూపాయలు కేటాయించాలని ముఖ్యమంత్రికు ప్రతిపాదించడంపై మంత్రికు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.మహేష్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్, తెలుగుదేశం నాయకులు తొలిచేనాయక్, సేవియా నాయక్, హంగి దుర్గ పాల్గొన్నారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐఆర్ వెంటనే ప్రకటించాలి

## -కార్యవర్గ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**




కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులకు ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటిం చాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు డిమాండ్ చేశారు. ఉరవకొండ పట్టణంలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బి.నరసింహులు మాట్లాడుతూ 11వ పీఆర్‌సీకు సంబంధించిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్‌సీ తక్షణమే ఏర్పాటు చేసి అమలు చేయాలని కోరారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి ఎస్జీటీలకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలు కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలకు హెచ్ఎం పోస్టులను కేటాయించాలని, ఫేజ్-3 నాడు-నేడు పనులు పూర్తీ చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జీఓ 117ను రద్దుచేసి ప్రాథమిక విద్యను కాపాడాలని, ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎం పోస్టులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్, విడపనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నజీర్, నరసింహులు, ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగ, బి.సి.ఓబన్న, జిల్లా కౌన్సిలర్లు చంద్ర, నాగరాజు, రామకృష్ణ, ఆదినారాయణ, వేణుగోపాల్, శర్మన్, అష్రాఫ్‌కుమైల్, సనావుల్లా, బాలముద్దన్న, కిషోర్, నారాయణస్వామి, రామన్న, లక్ష్మీకాంతమ్మ, వన్నూరుస్వామి, శ్రీనివాసులు, మనోహర్, శేఖర్ సింగాడి భాస్కర్, మల్లేశప్ప తదితరులు పాల్గొన్నారు.

